జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
### సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 26-6-2026 www.prajajyothinews.com పేజీలు : 8





## సామాజిక సేవలో కాకతీయ కమ్మ కమిటీ

- తుమ్మల నాగేశ్వరరావు

# ఆదర్శంగా నిలవాలి





కోదాడ టౌన్, జూన్ 25 ( ప్రజా జ్యోతి): కాకతీయ కమ్మ సేవా సమితి సామాజిక సేవలో ఆదర్శంగా నిలవాలని ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. కాకతీయుల కాలం నుంచే కమ్మ సామాజిక వర్గం చారిత్రాత్మక ప్రాధాన్యతను సంతరించుకుందని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి సేవా సంస్థలు కీలకంగా పనిచేయాలని, ముఖ్యంగా పేద మరియు బలహీన వర్గాలకు అండగా నిలవాలని సూచించారు.సేవా కార్యక్రమాలు, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు, సామాజిక సంక్షేమ చర్యల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు. కళ్యాణ మండపం నిర్మాణానికి సహకరించిన దాతలను అభినందించిన మంత్రి, ఈ భవనం సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని

మిగతా 5లో...

# ఓటరు జాబితాలో బిఎల్‌ఎల పాత్ర కీలకం..

- ఆలేరు ఎమ్మెల్యే

ఆలేరు జూన్ 25 ప్రజా జ్యోతిః ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో బిఎల్ఎల పాత్ర కీలకంగా ఉంటుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ...

2 లో..

ప్రభుత్వ విప్ ఐలయ్య







కోదాడ టౌన్, జూన్ 25 ( ప్రజా జ్యోతి): అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26 ను పురస్కరించుకొని చేపట్టిన రాష్ట్ర వ్యాప్త జన చైతన్య బైక్ యాత్ర కోదాడకు చేరుకుంది. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ యువతకు డ్రగ్స్, గంజాయి సేవించడం వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేక...

# యువత లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలి

2 లో..

- ఘనంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం-వ్యసనాలతో జీవితాలను పాడుచేసుకోవద్దు

# పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలి



**నార్కట్ పల్లి, జూన్ 25 ( ప్రజా జ్యోతి):** నార్కట్ పల్లి అద్దంకి రహదారిని అనుకొని ఉన్న అత్యంత రద్దీ ప్రాంతమైన ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని బీఎస్పీ పార్టీ జిల్లానాయకులు, ఎల్లారెడ్డిగూడెం 12వ వార్డు మెంబర్ మేడి వాసుదేవ డిమాండ్ చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రం తెలంగాణ శ్రీశైలం గా ప్రసిద్ధి చెందిన చెరువుగట్టు దేవస్థానానికి ప్రతినిత్యం భక్తులు వేలాదిసంఖ్యలో పాల్గొంటారు. గతంలో చెరువుగట్టు ఆర్చి దగ్గర పలుమార్లు ప్రమాదాలు జరిగినప్పటికీ, ఈ ప్రమాదాలను అరికట్టడానికి గ్రామ ప్రజలు మరియు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులను ప్రమాదాల భారీ నుండి రక్షించాలని మేడి వాసుదేవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సోషల్ మీడియా ఇన్చార్జి సిరి పంగి భూపాల్, దండు ప్రశాంత్, నాగిళ్ల సురేష్, బరిగల నరసింహ, సిరిపంగి మహేందర్, మేడి హరికృష్ణ, ఉగాది శశిధర్, మేడి రత్నం, శివ, నాగరాజు పాల్గొన్నారు.ు

## సబ్ జైలులో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



**హుజూర్ నగర్ జూన్ 25 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో జూన్ 22 నుండి జూన్ 26 వరకు అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సబ్ జైలర్ గౌతమ్ అన్నారు. గురువారం పట్టణంలోని సబ్ జైలు నందు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ముగింపు కార్యక్రమంలో అయన మాట్లాడారు.మాదక ద్రవ్య దుర్వినియోగం వలన కుటుంబంలో సమాజంలో అంతర్గత కలహాలు జరుగుతాయని తెలియజేశారు.సబ్ జైలర్ గౌతమ్ ఆధ్వర్యంలో సబ్ జైలులోని సమస్త ఖైదీలు మరియు సిబ్బంది మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో సబ్ జైలు సిబ్బంది, పలువురు ఖైదీలు తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం అందించాలి

**విద్యార్థులతో మాట్లాడుతున్న బిక్షపతి**



**మోత్కూరు, జూన్ 25 (ప్రజా జ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి బి. బిక్షపతి గురువారం మోత్కూరు కె. జి. బి. వి ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డి. ఇ. ఓ. మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన విద్యనందిస్తూ, నాణ్యతతో కూడిన భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్ లో పైకి ఎదగాలని విద్యార్థులతో చెప్తూ వారితో ముచ్చటించారు. పరిసరాలను, వంటలను పరిశీలించారు. వీరితో పాటు కె. జి. బి. వి యస్. ఓ సి. హెచ్. యాదమ్మ, ఉపాధ్యాయినిలు సుజాత, రేఖ, రమ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో బిఎల్ఎల పాత్ర కీలకం

**- ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య**




**ఆలేరు జూన్ 25 ప్రజా జ్యోతి:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో బిఎల్ఎ ల పాత్ర కీలకంగా ఉంటుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్ల నమోదు కావడం అనర్హుల పేర్ల తొలగింపు వివరాల సవరణ వంటి అంశాలపై బిఎల్ఎ లకు సమగ్ర అవగాహన కల్పించడం జరిగిందన్నారు. నీటి పరీక్షలో జరిగిన అవకతవకాలు పేపర్ లీకేజీల కారణంగా లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చత్రంకి గుంజు కార్యక్రమాన్ని చేపట్టారు. సిబిఎస్ ఈ పేపర్ల మూల్యాంకలలో జరిగిన అవకతవకాల కారణంగా ఎంతో మంది విద్యార్థులు తీవ్ర నిరాశకు గురై కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారన్నారు. ప్రతి విద్యార్థికి న్యాయం జరగాలి పరీక్షల నిర్వహణలో పారదర్శకత ఉండాలి పేపర్ లీకేజీలకు శాశ్వతంగా చెక్కుపెట్టవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఈరసారపు యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, మాజీ టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, ఆంజనేయులు ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలి

**-ఘనంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం-వ్యసనాలతో జీవితాలను పాడుచేసుకోవద్దు**





**కోదాడ టౌన్, జూన్ 25 ( ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26 న పురస్కరించుకొని చేపట్టిన రాష్ట్ర వ్యాప్త జన చైతన్య బైక్ యాత్ర కోదాడకు చేరుకుంది. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ యువతకు డ్రగ్స్, గంజాయి సేవించడం వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల అలవాటు వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాలు దెబ్బతినడమే కాకుండా సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర నష్టాలు వాటిల్లుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.యువత చిన్న వయసులోనే వ్యసనాల బారిన పడి జీవితాలను పాడుచేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కన్నతల్లిదండ్రులకు, గురువులకు మరియు ఈ సమాజానికి మంచి పేరు తీసుకురావాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులురామాంజనేయులు, రాములు, పోలీస్ కానిస్టేబుల్ బాబా మరియు స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**హుజూర్ నగర్ జూన్ 25 ( ప్రజా జ్యోతి) :** పట్టణంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ నమోదు ప్రక్రియను గురువారం మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి బూత్ స్థాయి నాయకుడు, కార్యకర్త బాధ్యతాయుతంగా పాల్గొని అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు స్వచ్ఛమైన, సమగ్ర ఓటర్ల జాబితానే పునాది పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పండ్ల హుస్సేన్, జగన్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోపలాయపల్లిలో ఓటరు జాబితా సవరణ ప్రారంభం



**నార్కట్ పల్లి, జూన్ 25 ( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని గోపలాయపల్లి గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సర్పంచ్ మచ్చ జయసుధ ముత్యాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఒక వ్యక్తికి ఒకచోట ఓటు హక్కు ఉండేలా భారత ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజలందరూ ఈ ప్రక్రియకు పూర్తిస్థాయి లో సహకరించి, ఓటు వివరాలను సరి చూసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ హోదాలో గోసుల సుదర్శన్, మచ్చ నరేష్, పంచాయతీ కార్యదర్శి నిరంజన్, అనురాధ, గ్రామపంచాయతీ కారోబార్ అల్లేసారయ్య పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్



**ఆలేరు జూన్ 25 ప్రజా జ్యోతి :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో దుర్గామాత వార్షికోత్సవ సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ గురువారం పూజలో పాల్గొని నైవేద్య సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు హరినాథ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ జెడ్పిటిసి పరమేశ్వర్, నీలం పద్మా, స్వామి ,నరేందర్ రెడ్డి, శివ, రాములు ,దశరథ, కృష్ణ, బాలస్వామి, రామకృష్ణ , ఉ పుల్లయ్య ,అంజన్ కుమార్, భరత్ ,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ బుర్ర వెంకటేశ్వర్లుకు పుష్పగుచ్ఛం అందజేత



**ఆలేరు జూన్ 25 ప్రజా జ్యోతి:**
టీజీపీఎస్సీ చైర్మన్ ఐఏఎస్ విఆర్ బుర్ర వెంకటేశ్వర్లు గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి వచ్చిన సందర్భంగా మండల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వారి వెంబడి ఆలేరు ఎస్సై వినయ్ కుమార్, స్వామి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓగా ఆండాలు బాధ్యతల స్వీకరణ

**చింతలపాలెం, జూన్ 25 (ప్రజా జ్యోతి):**
చింతలపాలెం మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా ఐ. ఆండాలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ జిల్లా కనగల్ మండలంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమె ఇటీవల పదోన్నతి పొంది ఎంపీడీఓగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా చింతలపాలెం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. కాగా ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన రామచందర్ రావు ప్రస్తుతం చిలుకూరు మండలంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్త కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**నార్కట్ పల్లి, జూన్ 25 ( ప్రజా జ్యోతి):**
నార్కట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా సంఘం సభ్యులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత రక్త పరీక్షా కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించారు. ఆరోగ్య సమస్యలు ముందుగానే గుర్తించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ… ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మహిళా సంఘం సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు ఎంత ఎక్కువ సేవ చేయగలిగితే అంత చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు ముఖ్యమంత్రి విద్య మరియు వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. సూపర్ 200 కోట్లు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు చేపడుతున్నామని, ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజన పథకం అమలు చేస్తున్నామని, ఎలాంటి ఖర్చు లేకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందున ప్రజలు ముందుకు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, స్థానిక సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, ఉప సర్పంచ్ శిరీష, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాదాసు నరసింహ, ఐత రాజు యాదయ్య, బింగి కొండయ్య, సమ్మద్ పాల్గొన్నారు.

## వీరారెడ్డి ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి: ఉస్తేల సృజన



**చింతలపాలెం, జూన్ 25 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సీపీఐ పార్టీ సీనియర్ నాయకుడు అమరజీవి కామ్రేడ్ ఉస్తేల వీరారెడ్డి ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన అన్నారు. వీరారెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో నాయకులు మాట్లాడుతూ రైతులు, కార్మికులు, పేద ప్రజల హక్కుల కోసం ఎర్రజెండా చేతబట్టి పోరాడిన విప్లవ యోధుడు వీరారెడ్డి సేవలను స్మరించుకున్నారు. చివరి శ్వాస వరకు ఎర్రజెండాను నమ్ముకుని సీపీఐ పార్టీలోనే కొనసాగిన గొప్ప నాయకుడు వీరారెడ్డి అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామ కార్యదర్శి గంధం మంగయ్య, మండల నాయకులు చిత్తలూరి వీరబాబు, షేక్ అబ్దుల్ భాషా, తాళ్లూరి సత్యం, భీమిశెట్టి సత్యం, దొంగల అంకరాజు, భీమిశెట్టి పద్మ, చిలక ఏసు, గంధం కొండలు, భూక్యా రామారావు, తోకల సైదులు, షేక్ మైబు, తాళ్లూరి శ్రీనివాసరావు, చింతల కృష్ణ, సాయి గురవయ్య, రావుల పెద్ద నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ, సహజ పద్ధతిలో వ్యవసాయం చేయాలి

**-కె వి కె గడ్డిపల్లి శాస్త్రవేత్త డి. నరేష్**



**పాలక వీడు, జూన్ 25 ( ప్రజా జ్యోతి ):**
నేల సంరక్షణపై జిల్లా వ్యాప్తంగా యాత్రలుకే.వి.కే-గడ్డిపల్లి శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారు పాలకీడు మండలంలోని గుడి గుండ్ల పాలెం గ్రామం రైతు వేదికలో గురువారం నాడు ఖేత్ బచావో అభియాన్" (నేలలను రక్షించుకుందాం) పై అవగాహన కల్పించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త డి. నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ భూసారాన్ని కాపాడటానికి, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సహజ వ్యవసాయాన్ని చేయాలి అన్నారు.భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహన కల్పించారు.అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం తగ్గిపోతోంది. వీటి వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ, సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా రైతులకు అవగాహన కల్పిస్తారు.భూసార పరీక్షలు (సాయిల్ హెల్త్ కార్డు ): ప్రతి రైతు తన భూసార పరీక్షలు చేయించుకొని, భూమికి అవసరమైన పోషకాలను, ఎరువులను మాత్రమే వాడేలా ప్రోత్సహిస్తారు. దీని ద్వారా సాగు ఖర్చులు తగ్గుతాయి.సుస్థిర వ్యవసాయం,వాతావరణ మార్పులను తట్టుకుంటూ, ఎక్కువ దిగుబడి సాధించే ఆధునిక, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఈ ప్రచారం ఒక నెల రోజుల పాటు జిల్లాలోని గ్రామాల్లోనూ ఈ కార్యక్రమం కొనసాగుతుంది అన్నారు. దీనిలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే ) అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామాలను సందర్శించి రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారు అన్నారు. మండల వ్యవసాయ అధికారి బి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచడం కోసమే రైతు వేదికల్లో విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. మండలంలోని గుడుగుంట్ల పాలెం రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పలు అంశాలపైన అవగాహన కల్పించారు.జూన్ 23 నుంచి 30 వరకు రైతు వేదికల్లో విత్తన మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు విత్తనాల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరు తడి పంటలు, వ్యవసాయ ఉత్పత్తులు, ఎల్నినో ప్రభావం వల్ల వచ్చే ఇబ్బందులు, సాగు చేయాల్సిన పంటలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న వివిధ రకాల పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీకాంత్, విత్తన కంపెనీ డీలర్లు, ఫర్టిలైజర్ డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రంగా సర్ ప్రక్రియ నిర్వహించాలి

**- క్షేత్రస్థాయిలో పరిశీలించిన తహశీల్దార్ రామకృష్ణారెడ్డి**



**చింతలపాలెం, జూన్ 25 (ప్రజా జ్యోతి):** సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని తహశీల్దార్ రామకృష్ణారెడ్డి సూచించారు. చింతలపాలెం మండల కేంద్రం తో పాటు ఎర్రకుంట తండాలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ సర్వేను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమావళిని అనుసరించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్వేలో ప్రతి ఓటరు పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. 1987కు ముందు ఓటరుగా నమోదైన వ్యక్తులు స్వీయ గుర్తింపు పత్రాన్ని సమర్పించాలని, 1987 నుంచి 2004 మధ్య ఓటరుగా నమోదైన వారు స్వీయ గుర్తింపు పత్రంతో పాటు తల్లి లేదా తండ్రికి సంబంధించిన ఏదైనా ఒక ఆధార పత్రాన్ని జత చేయాలని తెలిపారు. 2004 తర్వాత ఓటరుగా నమోదైన వారు స్వీయ గుర్తింపు పత్రంతో పాటు తల్లి, తండ్రుల ఆధార పత్రాలను సమర్పించాలని. ప్రతి బీఎల్ఓ తమ పరిధిలోని అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, ఎన్యూమరేషన్ ఫారాలను ప్రతి ఓటరుకు పంపిణీ చేసి వారి వివరాలను ఈసీఐ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. బూత్ లెవెల్ ఏజెంట్లు బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రకుంట తండా సర్పంచ్ రవి, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులతోనే ఉజ్వల భవిష్యత్తు : వరకాంతం జంగారెడ్డి

**- దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీస్ ప్రారంభం**

**- మానవతా దృక్పథంతో తండ్రి జ్ఞాపకార్థం బస్సు విరాళమిచ్చిన ఏనుగు శ్రీనివాస్ రెడ్డి**

**- ఘనంగా ప్రారంభించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు**





**చౌటుప్పల్, జూన్ 25 ( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వరకాంతం జంగారెడ్డి అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. చౌటుప్పల్ మండల పరిధిలోని దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల రవాణా సౌకర్యార్థం.. దివంగత ఏనుగు జంగారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి తన సొంత ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సును సీఐ మన్మధ కుమార్, స్థానిక సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్,ఉప సర్పంచ్ అనుప్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో కలిసి వరకాంతం జంగారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జెండా ఊపి రవాణా సేవలను ప్రారంభించారు.

**సామాజిక బాధ్యతగా దాతల సహకారం శ్లాఘనీయం:**

ఈ సందర్భంగా వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల రవాణా ఇబ్బందులను గుర్తించి, తన తండ్రి జ్ఞాపకార్థం ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిన ఏనుగు శ్రీనివాస్ రెడ్డి ఉదారతను ఎంతైనా అభినందించాలన్నారు. సమాజంలో ఇలాంటి దాతలు ముందుకు రావడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మరింత మెరుగవుతాయని పేర్కొన్నారు.

**రవాణాసౌకర్యాన్నిసద్వినియోగం చేసుకోవాలి:**

విద్యార్థులు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జంగారెడ్డి పిలుపునిచ్చారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి, విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి



**పెన్‌పహాడ్, జూన్ 25(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ వంద శాతం పోలియో చుక్కలు వేసి, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెన్‌పహాడ్ వైద్యాధికారి డాక్టర్ రాజేష్ విజ్ఞప్తి చేశారు.ఈ నెల 28 (ఆదివారం) నుండి మూడు రోజుల పాటు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రాజేష్ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలను సమీపంలోని పోలియో బూత్‌లకు తీసుకువచ్చి తప్పనిసరిగా చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ పద్మ, ఆరోగ్య విస్తరణాధికారి తాడూరి వెంకన్న, హెల్త్ సూపర్వైజర్ పూలమ్మ, ఎం.ఎల్.హెచ్.పిలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల సర్వేను సవరించాలి



**ఆలేరు జూన్ 25 ప్రజా జ్యోతి :** ఓటర్ల పేర్లు తప్పుగా ఉంటే వాటిని సవరించుకోవాలని అందుకు సర్ అప్ ద్వారా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని బి ఎల్ ఓ యాదలక్ష్మి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో ఇంటింటికి ఓటర్ సర్వే నిర్వహించి ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఓటర్ల పేర్లు ఇంటి పేర్లు తప్పుగా ఉంటే సవరించుకోవాలని సూచనలు ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ బిఎల్ఓ కు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కనకరాజు, ఏఎన్ఓ మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక నీగూడెం గ్రామంలో ఓటరు జాబితా సవరణ ప్రారంభం



**నార్కట్ పల్లి, జూన్ 25 ( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని కొండపాక నీ గూడెం గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సర్పంచ్ దాసరి మల్లేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక వ్యక్తికి ఒక చోట ఓటు హక్కు ఉండేలా భారతీయ ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అన్నారు. గ్రామ ప్రజలు ఈ ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించి, ఓటు వివరాలను సరి చూసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేక వెంకట్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ మేక వరలక్ష్మి దశరథరెడ్డి, తిరుగుడు రవి యాదవ్, జీడిమడ్ల చలపతి రెడ్డి, అనుష, ఐలమ్మ పాల్గొన్నారు.

# డ్రగ్స్‌తో భవిష్యత్తు అంధకారం

**- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సీఐ జి. మన్మధ కుమార్**

**- డ్రగ్స్ విక్రయాలపై 1908కు సమాచారం ఇవ్వాలి**

**- యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు**



**చౌటుప్పల్, జూన్ 25 (ప్రజాజ్యోతి):** మాదకద్రవ్యాల బారిన పడితే యువత భవిష్యత్తు అంధకారమవుతుందని చౌటుప్పల్ సీఐ జి. మన్మధ కుమార్ హెచ్చరించారు. దేవాలమ్మ నాగారం గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం సీఐ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో గంజాయి, సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా విద్య, ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. క్షణికానందం కోసం అలవాటు పడే వ్యసనాలు జీవితాలను నాశనం చేస్తాయని, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు.గ్రామాలు, పట్టణాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత, విద్యార్థులు ముందుండాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞచేయించారు. కార్యక్రమంలో ఎస్ఐ యాదగిరి,గ్రామపంచాయతీ ప్రతినిధులు, నాయకులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టిఆర్‌పి సభ ఆహ్వాన పత్రికల పంపిణీ



**పెన్‌పహాడ్, జూన్ 25(ప్రజా జ్యోతి):**
తీన్మార్ మల్లన్న నాయకత్వంలో, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లాలో జూలై 5న నిర్వహించనున్న "తెలంగాణ రాజ్యాధికార సమరభేరి" భారీ బహిరంగ సభ ప్రచార కార్యక్రమాలు మండలంలో ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో ప్రముఖులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. మాచారం గ్రామంలోని విద్యార్థి సంఘం నాయకుడు బోల్లక లింగయ్యకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మామిడి అంజయ్య మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల రాజ్యాధికారమే ధ్యేయంగా జూలై 5న నిర్వహించే సమరభేరి బహిరంగ సభను ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, జిల్లా నాయకులు మామిడి శోభన్ బాబు గౌడ్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ



**పెన్‌పహాడ్, జూన్ 25(ప్రజా జ్యోతి):**
మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో గురువారం మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ నాతాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మహనీయుల ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ,బాబు జగ్‌జీవన్ రామ్,మహాత్మ జ్యోతిరావు పూలే, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గార్ల విగ్రహాలను సర్పంచ్ నాతాల వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విగ్రహ దాతలతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల ప్రముఖులు దాతలుగా వ్యవహరించి విగ్రహాలను బహూకరించారు. మహాత్మా గాంధీ విగ్రహాన్ని మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, బాబు జగ్‌జీవన్ రామ్ విగ్రహాన్ని హైదరాబాద్ ఏజీ ఆఫీస్ సెక్షన్ ఆఫీసర్ బచ్చులకురి లలిత బజార్ దంపతులు విరాళంగా అందించారు. అలాగే జ్యోతిరావు పూలే విగ్రహాన్ని రేషన్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు బెల్లంకొండ లక్ష్మి గోవర్ధన్, ఆర్‌ఎంపీ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగే గౌడ్ అందజేయగా, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని విశ్వభారతి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకురాలు బి. శోభారెడ్డి, నల్గొండ మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సొంటి ఆంజనేయులుగౌడ్, పంచాయతీ కార్యదర్శి ఎస్ లావణ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీరాములు, మాజీ సర్పంచ్ దొంతగాని గోపయ్య,మాజీ ఉపసర్పంచ్ బేగంజాన్మియా, కుందూరు వెంకట్ రెడ్డి, వార్డ్ మెంబర్లు సునంద రామిరెడ్డి, యాకూబ్ ఆలి, మౌలానా ఉస్మాన్, వినీత చెన్ను కృష్ణారెడ్డి, మాతంగి వెంకన్న స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం


**పెన్ పహాడ్, జూన్ 25(ప్రజా జ్యోతి):**
పెన్ పహాడ్ మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో గురువారం స్థానిక తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ నాతాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జీపీఓ మధు విచ్చేసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాతాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ' ఎస్ ఐ ఆర్ ' కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. గ్రామంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. బూత్ స్థాయి అధికారులు నిర్వహించే ఇంటింటి సర్వేకు గ్రామ ప్రజలందరూ తమ సరైన వివరాలను అందించి పూర్తి స్థాయిలో సహకరించాలని,



చనిపోయిన వారి పేర్లు, నకిలీ ఓట్ల తొలగింపునకు సహకరించి ఓటరు జాబితా ప్రక్షాళనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సొంటి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి లావణ్య, బూత్ స్థాయి అధికారులు లక్ష్మి,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో కాకతీయ కమ్మ సేవా సమితి ఆదర్శంగా నిలవాలి

**-తుమ్మల నాగేశ్వరరావు**





**కోదాడ టౌన్, జూన్ 25 ( ప్రజా జ్యోతి):**
కాకతీయ కమ్మ సేవా సమితి సామాజిక సేవలో ఆదర్శంగా నిలవాలని ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. కాకతీయుల కాలం నుంచే కమ్మ సామాజిక వర్గం చారిత్రాత్మక ప్రాధాన్యతను సంతరించుకుందని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి సేవా సంస్థలు కీలకంగా పనిచేయాలని, ముఖ్యంగా పేద మరియు బలహీన వర్గాలకు అండగా నిలవాలని సూచించారు. సేవా కార్యక్రమాలు, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు, సామాజిక సంక్షేమ చర్యల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు. కళ్యాణ మండపం నిర్మాణానికి సహకరించిన దాతలను అభినందించిన మంత్రి, ఈ భవనం సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగే విధంగా సేవా సమితి కార్యక్రమాలు కొనసాగాలని సూచించారు. అనంతరం సమితి బాధ్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సమితి నాయకులు, సభ్యులు, దాతలు, ప్రముఖులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ వివిధ ఉన్నత పదవులు చేపట్టిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తన నియోజకవర్గానికి రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు కమ్మ సామాజిక వర్గం గత ఎన్నికల్లో తన విజయానికి ఎంతో కృషి చేసిందన్నారు. కాకతీయ సేవా సమితి సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు సేవా సమితి చేపట్టే కార్యక్రమాలకు తన సహకారం ఉంటుందన్నారు.







